క్లుప్తంగా

నేడు మర్రిపాలెంలో గడప గడపకు

గంగవరం : నేడు గంగవరం మండలం మర్రిపాలెం సచివాలయం పరిధిలోని మర్రిపాలెం గ్రామంలో బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఎంపీడీవో బి.శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమానికి రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి హాజరవుతున్నారన్నారు. సచివాలయ సిబ్బంది అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో రావాలన్నారు. మర్రిపాలెంలో ఎమ్మెల్యే పర్యటనకు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, సర్పంచ్ మడకం వెంకటేశ్వర్లుదొర, పార్టీ మండల కన్వీనర్ అప్పలరాజు కోరారు.

ఆలయానికి మైక్‌సెట్ అందజేత


మైక్‌సెట్ బహూకరిస్తున్న దాతలు

రాజవొమ్మంగి: మండలంలోని కొత్త వెలగలపాలెం గ్రామంలోని గంగాలమ్మ గుడికి హిందూ నేషన్ ఫౌండేషన్ వారు రూ.8వేల ఖరీదు గల మైక్‌సెట్ అందజేశారు. నిత్యం దీపధూప నైవేద్యాలు సమర్పిస్తూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న నిర్వాహకులను ఫౌండేషన్ చైర్మన్ రామకృష్ణ అభినందించారు. సమరసత సేవా ఫౌండేషన్ ధర్మప్రచారక్ నమ్మి అప్పారావు భక్తులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం తగదు

జి.మాడుగుల: మండలంలో వంజరి పంచాయతీ కేంద్రంలో గ్రామ సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సచివాలయంలో ప్రజల నుంచి వినతులు, అందించిన సేవలు, సచివాలయ ఉద్యోగుల విధులు తదితర వివరాలపై ఆరా తీశారు. విధుల్లో నిర్లక్ష్యం చేయవద్దని సిబ్బందికి సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలు, గర్భిణులు, వ్యాక్సినేషన్, రక్తహీనతతో ఉన్న పిల్లల రిజిష్టర్లు, స్టాక్ వివరాలు, పిల్లలకు అందిస్తున్న భోజనాన్ని ఆయన పరిశీలించి, వివరాలును అంగన్వాడీ టీచర్‌ను ఆయన అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పాడేరు రోడ్డులో స్టాపర్ల ఏర్పాటు

జి.మాడుగుల: రోడ్లపై వాహన ప్రమాదాలను నివారించటానికి పోలీస్ శాఖ, సీఆర్పీఎఫ్ 198 బెటాలియన్ సంయుక్తంగా మంగళవారం స్టాపర్లను ఏర్పాటు చేసింది. జి.మాడుగుల–పాడేరు రోడ్డు మార్గంలో ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి ఈ చర్యలు తీసుకున్నారు. జి.మాడుగుల పోలీస్ స్టేషన్ పరిధిలో జి.ఎం కొత్తూరు, కలవపూలు, ఈదులబయలు జంక్షన్‌లో సీఐ సత్యనారాయణ, ఎస్‌ఐ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో స్టాపర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లైసెన్సు, వాహన రికార్డులు ఉంచుకోవాలని, లేదంటే ఎంవీఎం చట్టం ప్రకారం చర్యలుంటాయని హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు వెంకటరమణ, హెచ్‌సీ అప్పలరాజు, పోలీస్ సిబ్బంది సత్యనారాయణ, కిశోర్, శివ పాల్గొన్నారు.

72 మందికి వైద్య పరీక్షలు


దాసరిపుట్టులో రోగులకు వైద్య సేవలు అందిస్తున్న కిలగాడ వైద్య సిబ్బంది

ముంచంగిపుట్టు: కర్రిముఖిపుట్టు పంచాయతీ భారెంగుల, గేదలబంధ, దాసరిపుట్టు గ్రామాల్లో మంగళవారం కిలగాడ వైద్య సిబ్బంది కాలినడకన కిలోమీటర్లు నడిచి వెళ్లి వైద్య శిబిరం ఏర్పాటు చేసి 72 మందికి వైద్య సేవలు అందించారు. ఉచితంగా మందులు అందించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి రోగుల వివరాలను సేకరించి, మెరుగైన వైద్య సేవలు అందించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీహెచ్‌వో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైద్య సేవలందించిన అనంతరం అవసరమైతే ఆరోగ్య కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నామని, రోగులంతా వైద్య సిబ్బందికి సహకారం అందించాలన్నారు.

జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమం


పలకజీడిలో ఇంటికి స్టిక్కర్లు అతికిస్తున్న సర్పంచ్, తదితరులు


కర్నికలంకలో పర్యటిస్తున్న ఎస్టీ సెల్ అధ్యక్షురాలు, జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ వెంకటలక్ష్మి


బర్రిమామిడిలో పథకాలు వివరిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు బేబిరత్నం


కూనవరంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోతో ఉన్న స్టిక్కర్‌కు నమస్కరిస్తున్న గిరిజన వృద్ధురాలు

అరకులోయ రూరల్: మండలంలోని సుంకరమెట్ట, బొండం, లోతేరు, పెదలబుడు తదితర పంచాయతీల్లో జగనన్న మా భవిష్యత్తు..మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం కన్వీనర్లు రాధ, గణేష్ ,శెట్టి సోమేష్, ప్రదీప్, గులభి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు.

పాడేరు: అరమ పంచాయతీలో జగనన్న మా భవిష్యత్తు..మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు చట్టారి జానకమ్మ, వైస్ ఎంపీపీలు ఆనందరావు, లలిత పర్యటించారు. నాయకులు గణపతి, శాంతి, మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి గోపాల్, వినోద్, బాలరాజు, సింహాచలం పంచాయతీ కన్వీనర్లు పాల్గొన్నారు.

పాడేరు రూరల్ : వంతాడపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని అల్లివర గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సొనారి రత్నకుమారి, నాయకులు రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: గోమంగి సచివాలయం పరిధిలోని బొడ్డాపుట్టులో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బొంజుబాబు నాయకులు సింహాచలం , బాలరాజు, నవీన , కొండలరావు, సత్తిబాబు,రాజుబాబు,కోటేశ్వరరావు,దాసు, అన్నాజీరావు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: హుకుంపేట, కొట్నాపల్లి, రాప, తీగలవలస, తడిగిరి, మట్టుజోరు పంచాయతీల్లో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటీసిలు కాకరి బొంజుబాబు, లక్ష్మయ్య, బేసు, సాంబ, వెంకట పూర్ణిమ, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు నాగరాజు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: సింగర్బ పంచాయతీ కర్నికలంక, భీరం పంచాయతీ వనెల్బ గ్రామాల్లో జగనన్న మా భవిష్యత్తు..మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు,జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, నాయకులతో కలిసి పర్యటించారు. జి.మాడుగుల పంచాయతీ చట్టుమెట్టలో సర్పంచ్ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కళ్యాణం, గెమ్మెలి పంచాయతీ ఎస్. పెదబయలు లో వైఎస్ ఎంపీపీ సత్యనారాయణ, జి.మాడుగుల, వంజరి, గడుతూరు, ఉవ్వాసింగి, పాలమామిడి పంచాయతీల్లో నాయకులు పర్యటించారు. సర్పంచ్ హనుమంతరావు, ఎంపీటీసీ చిట్టిబాబు, నాయకులు వెంకటగంగరాజు, చిన్నబాబు, ఆచారి, వెంకటరమణ, రామకృష్ణ పాల్గొన్నారు.

కొయ్యూరు: యూ.చీడిపాలెం పంచాయతీ పలకజీడిలో జరిగిన కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా కన్వీనర్లు రమేష్, దామోదర్, ఉప సర్పంచ్ చిరంజీవి సురేష్, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు. కంఠారంలో నిర్వాహణ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి , నాయకులు సత్యనారాయణ,సర్పంచ్ కన్నయమ్మ తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: రాయపల్లిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సత్యనారాయణ , ఎంపీటీసీ సత్యనారాయణదొర, సర్పంచ్ విశ్వనాథం, నేతలు శ్రీను, దుశ్శర్తిలో నాయకులు ప్రసాద్, డి.రామవరంలో ఎంపీటీసీ విశ్వకుమారి తదితరులు పాల్గొన్నారు.

గంగవరం : మండలంలో మర్రిపాలెం, ఎండపల్లి, పంద్రప్రోలు పంచాయతీల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి , జెడ్పీటీసీ సభ్యురాలు బేబిరత్నం, సర్పంచ్‌లు వెంకటేశ్వర్లుదొర, రామలక్ష్మి, ఉపసర్పంచ్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: అమీనాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో కన్వీనర్లు రామకృష్ణ, మురళీకృష్ణ, సర్పంచ్ వెంకటలక్ష్మి, కో–ఆప్షన్ మెంబర్ కామేష్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

సీలేరు: గూడెం కొత్తవీధి మండలం గుమ్మిరేవుల గ్రామ పంచాయితీ పరిధిలో కాకనూరులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షుడు లక్ష్మణ్, సర్పంచ్ కమలమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు జ్ఞానదీపిక, ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీలు దేవుడు, ఆనంద్, నేతలు పోతురాజు, కృష్ణమూర్తి , బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: చట్లవాడ పంచాయతీ పరిధిలోని నూకలేటి వాడ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ప్రేమలత , గంగరాజు. సుందర్ పాల్ పాల్గొన్నారు.

ఎటపాక: నెల్లిపాక,ఎటపాక సచివాలయాల పరిధిలో జరిగిన కార్యక్రమంలో మండల కన్వీనర్ గోసు ప్రశాంత్, జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, ఎంపీపీ కాక కామేశ్వరి,ఎంపీటీసీ బూరం అంజలి,నాయకులు కురినాల వెంకట్ తదితరులున్నారు.

వీఆర్‌పురం: రేఖపల్లి పంచాయతీ పరిధిలోని పెద్దన్న వీధిలో జరిగిన కార్యక్రమంలో కన్వీనర్ కాంతారావు, నేతలు సత్తిబాబు, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు. చినమట్టపల్లిలో జయరాజ్, సర్పంచ్ రామరావు, సొసైటీ చైర్మెన్ మురళి, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.రామవరంపాడులో లక్ష్మణరావు, ముత్యాలతావు, రాజబాబు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: గుమ్మిరేవుల పంచాయతీలోని కాకునూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, సర్పంచ్ కమలమ్మ ఎంపీటీసీ జ్ఞానదీపిక, ఎంపీపీ బోయినకుమారి, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేముడు పాల్గొన్నారు.

కూనవరం: కూనవరం, జగ్గవరం, చూచిరేవుల గూడెం కరకగూడెం, చినార్కూరు, వెంకటాయపాలెం గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో జేసీఎస్ ఇన్‌చార్జి మరియాదాస్, ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ విజయ్, ఆరెకటిక రాష్ట్ర డైరెక్టర్ వెంకట్రామారావు, ఎంపీటీలు అనంతలక్ష్మి, నాగరాణి, సర్పంచ్‌లు పార్వతి, అభిరామ్, నిరోషా, వెంకన్నబాబు, ముత్తమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: ఎన్ఆర్ పురం పంచాయతీ వైఎస్సార్ పురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి , ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధరస్వామి, కో ఆప్షన్ సభ్యుడు మదీనా పాల్గొన్నారు. వాలసి పంచాయతీ పలు గ్రామాల్లో నాయకుడు స్వామి, సర్పంచ్ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.


ఎటపాకలో కరపత్రాలు అందజేస్తున్న కన్వీనర్లు, నాయకులు


పాడేరుల కరపత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, నేతలు


కంద్రుంలో గ్రామస్తులకు పథకాలు వివరిస్తున్న ఎంపీపీ ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ


రాయపల్లిలో పర్యటిస్తున్న రాష్ట్ర రోడ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సత్యనారాయణ


ఇంటింటికీ వెళ్లి స్టికర్లు అతికిస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి, శెట్టి గంగాధరస్వామి

జాతర విజయవంతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

చింతపల్లి: మండల కేంద్రంలో ఈ నెల 17 నుంచి 20వ తేదీ వరకు జరిగే ముత్యాలమ్మ జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టాలని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యలయంలో మంగళవారం చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాల అధికారులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తా గునీరు, పారిశుధ్యం పనులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలిసులు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.వివిధ శాఖలు అధికారులు స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు హేమంత్‌కుమార్, పోతురాజు బాలయ్య, వినాయకరావు, ఎంపీపీ అనూషదేవి, సర్పంచ్ పుష్పలత, ఎంపీడీవో లాలం సీతయ్య, సీఐ రమేష్, ఎస్ఐ అరుణ్‌కిరణ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం


బాధితులకు సాయం అందిస్తున్న తోడు ట్రస్టు సభ్యులు


నిత్యావసర సరకులను అందిస్తున్న ఎంపీపీ రమేష్, తహసీల్దార్ తిరుమలరావు

కొయ్యూరు: పెదమాకవరం పంచాయతీ గానుగులలో కొద్ది రోజుల కిందట జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు తోడు ట్రస్టు నుంచి మంగళవారం వంటపాత్రలు, నిత్యావసరాలను పంపిణీ చేశారు. తోడు ట్రస్టుకు చెందిన మఠం మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాధితులకు అన్ని వేళలా అండగా ఉంటామన్నారు. తహసీల్దార్ తిరుమలరావుతో మాట్లాడి బాధితులకు త్వరగా పరిహారం అందే విధంగా చూడాలని కోరారు. లోకుల గాంధీ ట్రస్టు గౌరవ అధ్యక్షుడు కిరణ్, అచ్యుత్ వాణి, శోభన్, బీజేపీ మండల అధ్యక్షులు అప్పలరాజు పాల్గొన్నారు.

కొయ్యూరు: గానుగులలో ఇటీవల అగ్నిప్రమాదానికి గురైన వారికి ఎంపీపీ బడుగు రమేష్, తహసీల్దార్ తిరుమలరావు కలిసి మంగళవారం సాయంత్రం రూ.50 వేలు విలువ చేసే నిత్యావసరాలను పంపిణీ చేశారు. దుచ్చరి సరస్వతి, బంగారమ్మ, సింగారమ్మలు చెందిన గృహాలు దగ్ధమయ్యాయి. వారు కట్టుబట్టలతో మిగిలారు.ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ఇంత వేగంగా స్పందించి బాధితులకు అండగా నిలవడం ఆనందంగా ఉందన్నారు.కలెక్టర్ సుమిత్‌కుమార్ బాధితుల ఖాతాల్లోకి రూ.25 వేలచొప్పున నగదు వేయించారు. అవసరాలు తీర్చేందుకు వీలుగా రూ.50 వేలు వంట సామగ్రితో పాటు ఇతర అవసరాల కోసం అందజేశాన్నారు. భవిషత్‌లో ఎలాంటి నష్టం జరిగినా ప్రభుత్వం వారికి అండగా ఉంటుందన్నారు. ఎంపీటీసీ చడ్డా మల్లేశ్వరి, సర్పంచ్ సెగ్గే సూకాలమ్మ,వీఆర్‌వో పండయ్య పాల్గొన్నారు

ప్రీ స్కూల్ నిర్వహణ మరింతగా మెరుగుపడాలి


పెదబయలు ప్రాజెక్టు సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో రాజేశ్వరి

పెదబయలు: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ నిర్వహణ మరింతగా మెరుగుపడాలని సీడీపీవో రాజేశ్వరి తెలిపారు. మంగళవారం స్థానిక సీడీపీవో కార్యాలయంలోని అంగన్‌వాడీల ప్రాజెక్టు సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆరేళ్ల లోపు పిల్లలకు తప్పనిసరిగా కేంద్రాల్లో వండి పెట్టాలని, తాగు నీరు అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రత పాటించాలని, గర్భిణులు, బాలింతలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వారికి ప్రతినెలా చెకప్, హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించి రక్తహీనత ఉంటే ఆస్పత్రికి ఏఎన్ఎం, ఆశ కార్యకర్తల సహకారంతో తరలించాలన్నారు. క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో హోం డెలివరీలు లేకుండా ఆస్పత్రికి వారం రోజుల ముందుగానే తరలించే విధంగా గర్భిణులకు అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సకాలంలో డీఆర్ డిపోల నుంచి పీడింగ్ అందించే బియ్యం, పప్పు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

రంపచోడవరం: రంపచోడవరం ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. పలు తీర్మానాలకు కమిటీ ఆమోదం తెలిపింది. సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు బాలకృష్ణ, కుమారి, ఆసుపత్రి కమిటీ మెంబర్లు రూతూ, తమ్మన్నకుమార్, ఎంపీటీసీలు లక్ష్మి, వెంకటేశ్వర్లుదొర, సర్పంచ్ బొజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

జేజేఎం పనులకు శంకుస్థాపన


రేపాకలో జేజేఎం పనులకు భూమి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

కూనవరం: జల్‌జీవన మిషన్ ద్వారా చేపట్టిన పనులను సకాలంలో పూర్తి చేయాలని ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ అన్నారు. పెదార్కూరు పంచాయతీ రేపాక గ్రామంలో జేజేఎం నిధులు రూ.21 లక్షల వ్యయంతో చేపట్టిన పనులకు మంగళవారం సర్పంచ్ మడకం నాగరాణి అధ్యక్షతన భూమి పూజ నిర్వహించారు. వారు మాట్లాడుతూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.సొసైటీ అధ్యక్షులు కొండలరావు, నాయకులు బాబు, సీపీఎం నాయకులు నాగేశ్వరరావు, సీతారామయ్య, సచివాలయం కన్వీనర్ రత్తయ్య, శంకర్, రాఘవయ్య, బొర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ యంత్రాలు అందజేత


వలంటీర్లకు యంత్రాలను అందజేస్తున్న ఎంపీపీ ఆనందరావు, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి

వై.రామవరం: మండలంలోని పనసలపాలెం సచివాలయం గ్రామ వలంటీర్లకు మంగళవారం ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మీల ఆర్థిక సహాయంతో రెండు బయోమెట్రిక్ యంత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవలు వేగవంతం చేయడంలో భాగంగా తాము తమ నిధుల నుంచి కొంత కేటాయించి, వాటిని కొనుగోలు చేసి, వలంటీర్లకు ఉచితంగా అందజేశామన్నారు. త్వరలో మరి కొన్ని సచివాలయాలకు అందించాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం


సర్పంచ్ బొజ్జయ్యను సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

రంపచోడవరం: రంపచోడవరం సాయిబాబా ఆలయం సమీపంలోని జీవీకే యూపీ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ మంగా బొజ్జయ్య , పరిషత్ ప్రెసిడెంట్ జీ.విశ్వ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంగా బొజ్జయ్య మాట్లాడుతూ జీవికే పాఠశాల 39 సంవత్సరాల పూర్తి చేసుకుందన్నారు. ఇప్పటి వరకు అనేక మంది విద్యార్థులు చదువుకుని ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉన్నత స్థానాలు సాధించారన్నారు. అనంతరం పరిషత్ ప్రెసిడెంట్, కమిటీ సభ్యులు పాఠశాల సిబ్బంది సర్పంచ్ మంగా బొజ్జయ్యను సన్మానించారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. పాఠశాల కర్పసాండెంట్ బాలనారాయణ, హెచ్‌ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం


పథకాలను గ్రామస్తులకు వివరిస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి




వాడపల్లిలో గ్రామస్తులకు పథకాలు వివరిస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

చింతపల్లిరూరల్: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టిగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. ఎర్రబొమ్మలు పంచాయతీ పరిధిలో తప్పలమామిడి, ఎర్రబంద, కొండవంచుల, జగ్గంబుడ్డి, పారికల్, రౌతుపాయలు, సాడిక, మామిడిమాన్, గరువు గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 337 గడపలను సందర్శించారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఎంపీపీ అనూషదేవి, మండల పార్టీ అధ్యక్షుడు రవి, సర్పంచ్ పుష్పలత, సర్పంచ్ పండన్న, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గణబాబు, కో–ఆప్షన్ సభ్యుడు నాజర్‌వలీ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండలంలో వాడపల్లి పంచాయతీ పరిధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొన్నారు. గ్రామస్తులకు సంక్షేమ పథకాలను వివరించారు. పందిరిమామిడి–చవిటిదిబ్బలు, భీమవరం–నరసాపురం రహదారుల సమస్యలను స్థానికులు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఆయా గ్రామాల్లో 200 గడపలను ఎమ్మెల్యే సందర్శించారు. ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం శివారు గ్రామాల్లోనూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ బాలకృష్ణ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం



హుకుంపేట, రాజవొమ్మంగిలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

అరకులోయ రూరల్/హుకుంపేట/అడ్డతీగల/చింతూరు/రాజవొమ్మంగి: సంఘ సంస్కర్త, కుల నిర్మూలన పోరట పితామహుడు మహాత్మ జ్యోతీరావు పూలే జయంతిని జిల్లాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బడుగ, బలహీనవర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను వివరించారు. పూలే సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అరకులోయలో జరిగిన కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ భరత్‌కుమార్ నాయక్, ప్రిన్సిపాల్ రామకృష్ణ నాగబాబు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. హుకుంపేట మండలంలో గూడ ప్రభుత్వ బాలికల పాఠశాలలో పౌరా సంస్థ ప్రతినిధి తాపుల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. అడ్డతీగలలో మండలంలోని ఎపిసిసి కార్యదర్శి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.చింతూరులో కాలేజీలో జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు వెంకట్రావు, హారతి, శకుంతల, పద్మ, శైలజ, రాజబాబు పాల్గొన్నారు. బీసీ హాస్టల్‌లో జరిగిన కార్యక్రమంలో కృపాకుమార్ , వార్డెన్ తాతాజీరావు, విద్యార్థులు పాల్గొన్నారు. రాజవొమ్మంగిలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ సత్యవేణి పాల్గొన్నారు.